# నేను ★

రచన :
బి. వి. వి. ఆర్. సుబ్బారావు

నేను...అంటే యెవరంటూరా....? నా పేరు చెప్పడమెందుకు? మీకు కాదు కాదు యీ లోకాని కంతటికీ తెలుసునుగా... నేను ఒక దొంగనని... పాపాత్మురాలినని...మీరు యెన్ని అనుకొన్నా నాకు భయంలేదు...యీ పిరికిలోకం నన్నుగురించి యెందుకో యీ గుసగుసలు...

"ఫ్యాక్టరీలో దొంగతనం చేసింది....పట్టవచ్చిన యజమానిని కొట్టిన పాపాత్మురాలు....యిటువంటి దొంగముండకు ఆశ్రయమివ్వడము ఆమే నేజరుదే తప్పు..." అంటూ యింకా అనేకవిధాలు ఆడిపోసుకొంటున్నారుకదూ.... "అందుకే మూడేళ్లు కఠిన శిక్ష పడింది...." అంటూ సంతోషిస్తున్నారు... అవునా?....నిజం మీరే మెరుగుదురు....?

* * *

మా అనురాగదాంపత్యం చూడలేక భగవంతుడు కళ్ళల్లో నిప్పులుపోసుకొని నా పునిస్త్రీతనాన్ని నా 25 యేటనే పుటుక్కున తెంపేశాడు ...జీవనోపాధిలేక....ఆ ఫ్యాక్టరీ కూలీగా చేరవలసి వచ్చింది...పని కష్టమనిపించినా రోజావుంటే పని కదా అని సరిపెట్టుకొనేదాన్ని...కాని కూలీలు కార్చే ప్రతిరక్తపు చెమటబిందువే యీ ధనమదాంధుల ఆనందాశ్రువులకు అనుచిత భోగవిలాసాలకు కారణమని గ్రహించాను. కూలీల మంచిచెడ్డలతోను ...కష్టసుఖాలతోను....యజమానులకేమీ నిమిత్తం లేదు....

నేను కూలీగాచేరిన మొదటిరోజుల్లో మా బ్లాకు మేస్త్రీకి నన్నుచూస్తే కన్నుకుట్టింది....

ఒకనాటిరాత్రి మా యింటికివచ్చి నన్ను బలవంతం చెయ్యబోయాడు....నేను అవతలకి పొమ్మని తిడుతూవుంటే నన్ను యేదో ఫ్యాక్టరీలో మంచి కూలి యిప్పిస్తానని........ఉద్ధరించేస్తానని....యెన్నో విధాల మేలుచేస్తానని చెప్పబోతున్నాడు....నేను గట్టిగా అరచి అల్లరిపెట్టచూస్తే అప్పుడు పారిపోయేడు...ఆనాటినుండి నామీద యెన్నో లేనిపోని నేరాలు కల్పించి యజమానితో చెప్తావుండేవాడు.. కాని లాభం లేకపోయింది. యజమానికి నామీద దయ యెక్కువ...కారణం?? ఏమో!!!

* * *

ఇలా ఒకనెల గడిచింది. ఆవేళ ఫ్యాక్టరీలో నాకు నైట్ డ్యూటీ పడింది....ఆవేళ రాత్రి 12 గం॥


## ఈశ్వర్సు
### రత్న పురుష లేహ్యం

శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి, బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

## గనో క్యోల్

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకు లోబడని కేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట, రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.

## కుముద

స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు, అకాలబహిష్ట, ఋతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి తగ్గించును. ఋతురక్తమును జారీచేయును. గర్భపాతమును కాకుండచేయును.

అన్ని గొప్ప మందులషాపులయందును దొరకును.

## ఈశ్వరఫార్మసీ
పి. బి. 127 మద్రాసు.

అవుతుంది... నేను పనిమీద ఒక బ్లాకునుండి మరొక బ్లాకుకు పోతున్నా. ఇంతలో మా ఫ్యాక్టరీ మేనేజరు (యజమాని) ఎదురొచ్చాడు......

"ఇదిగో...యిలారా... నీతో ... మాట్లాడాలి..." అంటూ కూడా మేడమీది తన ఆఫీసు గదిలోకి తీసుకెళ్ళాడు...తలుపులువేసి...తన కామాన్ని వెలికక్కాడు... నేను అనేకవిధాల బ్రతిమాలాను...అటువంటి నీచురాల్ని కాదు—మానాన్ని అమ్ముకొనే పతితనుకాదు....అన్నయ్యగారూ... అనిఏడ్చేను.... ప్రాధేయపడ్డాను. లాలించాను... యిది మంచిపనికాదు అని బోధించాను ... అనేకవిధాల ఆశచూపాడు....ఇనపపెట్టెలో నుండి 200 రూ...నోట్లును...తీసి బైటపడేశాడు... కాని నేను లొంగలేదు....యిక బలాత్కరించబోయాడు....ఇక సహించలేక గతించిన నాభర్తకు ద్రోహం చెయ్యలేక...యిక అన్యమార్గంలేక అక్కడేవున్న గాజుసీసాతో అతిన్ని కొట్టినమాట నిజమే...కాదనను. అతనికి గాయాలు తగిలాయి...కాని ఆ పాపాత్ముడికి యికనైనా బుద్ధివచ్చిందా ... కోర్టు ఎక్కించాడు......

"అతడు ఆఫీసులో నిద్రపోతూవుంటే... నేను దొంగతనంగా 200 రూ...అపహరించి పారిపోచూడగా అతడు మేల్కొని నన్నుపట్టచూస్తే అతణ్ణి కొట్టినానని" న్యాయమూర్తులు తీర్పుచెప్పి డబ్బు అపహరించచూచిందేకాకుండా ఫ్యాక్టరీ యజమానిని కొట్టినందుకు...మూడు సంవత్సరాలు ... కఠినశిక్ష విధించారు...

నేను యిప్పుడు ఒక ఖైదీని...పోలీసులు నా చేతులకు సంకెళ్లు వెయ్యకలిగారు గాని నాశీలాన్ని పాడుచెయ్యలేదు...నన్ను నాల్గుగోడలమధ్య బానిసనుచేశారు కాని...నా మనోభావాన్ని అరికట్టలేదు ...మీ అందరిదృష్టిలోనూ నేను ఖైదీనే...మీరందరూ నన్ను ఎన్నిఅనుకొన్నా నాకేంతలవంపుకాదు ఎందుచేతనంటారా? మీరు ధనమదాంధులకు ద్రోహంచేసి ...... త్రాగుబోతులకు తలలొగ్గే రకం కదూ ..అందుచేత...—

వస్తోంది! త్వరలోనే!! వస్తోంది!!!

# తెలుగు టాకీ

[సచిత్ర మాసపత్రిక]

తెలుగు కళలతో, తెలుగు కథలతో, తెలుగు హాస్యంతో, తెలుగు చిత్రాలతో, తెలుగుదేశ సమస్యలతో, తెలుగులు వెగులతో, తెలుగు పోకడలతో, తెలుగు నడకలతో, తెలుగు పాఠకుల దివ్యదర్శనానికి అతిత్వరలోనే వస్తోంది.

## తెలుగుటాకీ వెల 4 అణాలు

రచయితలంతా తమతమ రచనలను వెంటనే పంపవలెను. అన్నిచోట్లా ఏజంట్లు కావాలి. వెంటనే వివరములకు వ్రాయండి.

43, ఆచారప్పన్ వీధి, జి. టి., మదరాసు.